సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 106 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 16.08.2025






# ఇంటింటకి సంక్షేమ ఫలాలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

2 లో



ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ధర్మకంచ స్టేడియంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, ఆర్డీవో గోపిరామ్ తదితరులు స్వాగతం పలికారు.













# ఇంటింటికి సంక్షేమ ఫలాలు

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
- **ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజా ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని, ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ధర్మకంచ స్టేడియంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, ఆర్డీవో గోపిరామ్ తదితరులు స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, ముఖ్య అతిథి జాతీయ జెండాని ఆవిష్కరించారు. అందరూ జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును, అలాగే సాధించిన ప్రగతి ని ముఖ్య అతిథి తన సందేశం ద్వారా ప్రజలకు తెలియజేశారు. సందేశం అనంతరం లింగాల ఘనపూర్, చౌడారం, ఘనపూర్ కేజీవీబీ విద్యార్థులు, సెయింట్ పాల్ పాఠశాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఘనపూర్ జెడ్పీహెచ్ఎస్, జనగామ ప్రభుత్వ హైస్కూల్ యోగాసనలు, యర్రగొల్లపహాడ్ ఎంపీహెస్ విద్యార్థుల కరాటే విన్యాసాలు



అందరిని అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల తరువాత 377 స్వయం సంఘాలకు రూ.40.30 కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలు, స్త్రీ నిధి రుణాల కింద 43 సంఘాలకు రూ.5.73 కోట్ల రుణాలను అందజేశారు. ఆ తర్వాత ఉత్తమ ఉద్యోగులకు ముఖ్య అతిథి విప్ ఐలయ్య, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. మన జిల్లా మన నీరు కార్యక్రమం లో భాగస్వామ్యం అయి లక్ష్యాన్ని చేరుకున్న అధికారులకు అలాగే గత సంవత్సరం పదో తరగతి పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికీ కూడా బహుమతులను అందచేశారు. చివరగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించారు. కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపిరాం, వివిధ శాఖ చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



























# ఉత్తమ సేవకులకు ప్రశంసలు




















# ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి సేవలు మరువలేనివి

**చేర్యాల, మన చౌరాస్తా :** ఉపాధ్యాయుడు పర్వాటకం ధర్మారెడ్డి సేవలు మరువలేనివని రాబోయే రోజుల్లో ఆయన స్ఫూర్తితో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్తామని చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అమరుడు ధర్మారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి శకుంతల పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు. అనంతరం ధర్మారెడ్డి సోదరుడు చంద్రారెడ్డి సహకారంతో 2025లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఆకునూరు గ్రామానికి చెందిన నిమ్మచెందనకు ప్రథమ బహుమతి కింద 5000 నగదు, దానంపల్లి గ్రామానికి చెందిన సకినాల పవన్ కుమార్, అర్జున్ పట్ల గ్రామానికి చెందిన కేమసారం సంధ్యారాణి లకు ద్వితీయ బహుమతి కింద ఇరువురికి 2,500 చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా నగదు బహుమతిని అందజేస్తామని సతీమణి శకుంతల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరిత, సామాజిక సేవకుడు కత్తుల భాస్కర్ రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**చేర్యాల, మన చౌరాస్తా :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చేర్యాల, కొమురవెల్లి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ ప్రాంతాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగేందర్ పతాకావిష్కరణ జరుపగా స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీను, ఎస్సై నవీన్, అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి పతాకావిష్కరణ జరిపారు. మండలంలోని అర్జున్ పట్ల గ్రామ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు ఎమ్మార్ మూర్తి స్వీయ రచన దర్శక నిర్వహణలో గ్రామస్తుల మధ్య విద్యార్థులు వేషధారణతో దృశ్య రూపకాన్ని ప్రదర్శించారు. స్థానిక గౌడ సంఘం రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద జాతీయ జెండాను సంఘం అధ్యక్షుడు పశ్చిమడ్ల సిద్ధి రాములు గౌడ్ ఆవిష్కరించారు. అదేవిధంగా బిజెపి చేర్యాల పట్టణ మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పాత బస్టాండ్ వద్ద నిర్వహించగా పట్టణ అధ్యక్షుడు కర్క తిరుపతిరెడ్డి భరతమాత చిత్రపటానికి పూలమాల వేయగా మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు పతాకావిష్కరణ జరిపారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ పతాకావిష్కరణను జరిపారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ ఈవో అన్నపూర్ణ, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ పతాకావిష్కరణ జరిపారు. అదేవిధంగా వివిధ పార్టీల కార్యాలయాలు, సంఘాల కార్యాలయాల తోపాటు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పతాకావిష్కరణ జరిపి స్వీట్లు పంపిణీ చేశారు.



## బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ తో పాటు వివిధ గ్రామాల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో కార్యదర్శి జాతీయ జెండాను ఎగురవేయగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి,ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, మాజీ ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కూరాకుల రవి, బీసీ సెల్ అధ్యక్షులు దాచేపల్లి నర్సింగరావు, మాజీ ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరకొండ రమేష్, కొడవటూరు దేవస్థాన కమిటీ సభ్యులు సూత్రమే రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బుర్ర బాలమని, మేకల రమేష్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## తమ్మడపల్లిలో..

మండలంలోని తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రెడ్డి,



మండల ఉపాధ్యక్షులు మట్టి బాల్ రాజు లు కలిసి జండా ఆవిష్కరించిన అనంతం స్వతంత్ర పోరాటంలో మహనీయుల త్యాగాలు మరువలేని అని వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మూల రాజిరెడ్డి, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు పిల్లి సువర్ణ, కొడవటూరు దేవస్థాన డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మేకల రమేష్, గోల్కొండ నాగరాజు, దొమ్మాట సిద్ధులు ,కడప కిష్టయ్య, మండల యువ నాయకులు అఖిల్ మాల, గంధమల స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.







కోకాపేటలోని స్లోకా గ్లోబల్ స్కూల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జనగామ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో..



# 79ఫీట్ల జెండా ఆవిష్కరణ

**భీమదేవరపల్లి,మన చౌరస్తా:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని డా.పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని 79 అడుగుల జెండా గద్దెపై త్రివర్ణ పతాకం ఎగరవేశారు .ఈ సందర్బముగా ముఖ్య అతిథిగా హజరైన ఖాజీపేట ఎసిపి పింగిళి ప్రశాంత్రెడ్డి హజరై మాట్లాడుతూ చిన్ననాటి నుండే దేశభక్తి పెంపోదించాలనే ఆలోచనతో 79 ఫీట్ల జెండా గద్దె నిర్మించడం జరిగిందన్నారు.ఈ జెండా సంరక్షణ పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రిన్,వంగర ఎస్ఐ దివ్యదేనాని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సిఐ పులి రమేష్,ఎస్సైఐలు ప్రవీణ్,సాయిబాబు,దివ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా యాకుబ్ జన్మదినం

**జనగామ, మన చౌరాస్తా :** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వీరాభిమాని మహమ్మద్ యాకుబ్ పాషా జన్మదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహిచుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో పల్లాను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. పల్లాపై ఉన్న అభిమానంతో 'పల్లాతో మా పయనం' అనే పాటను వారు సొంతంగా రాయించి పాడించిన పాటను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శీను, జనగామ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం, సీనియర్ నాయకులు అబ్బాస్, జనగామ మండల మైనార్టీ అధ్యక్షుడు యాకుబ్ పాషా, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదారాజు చందు, జనగామ సోషల్ మీడియా ఇంచార్జ్ తుంగ సతీష్ పాల్గొన్నారు.

# సరస్వతి మాత విగ్రహావిష్కరణ

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామం ప్రాథమిక పాఠశాలలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి దేవి ఉత్సవాకమిటీ ఆధ్వర్యంలో సరస్వతి మాత విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టంపేట ఎక్స్ ఎంపీటీసీ, ఎక్స్ సర్పంచ్, గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

